




నిమజ్జనం ఘాట్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసే ఘాట్‌ను ఎస్‌పి జి.కృష్ణకాంత్ పరిశీలించారు. మంగళవారం ఉదయం ఆయన గణేష్ ఘాట్ నిమజ్జన ప్రాంతానికి చేరుకోని చవితి పండుగ సందర్భంగా అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడతూ గణేష్ నిమజ్జనంనకు భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం నిమజ్జనం జరిగిన సమయంలో పరిస్థితులు, లోటుపాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ట్రాఫిక్ డైవర్షన్ పై సమీక్షించి,వివరాలు తెలియజేస్తామన్నారు. వినాయక ప్రతిమల ఊరేగింపు మొదలు, నిమజ్జనం పూర్తీ అయ్యే వరకు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి, చిన్నబజార్ పోలీసు స్టేషన్ సిఐ, నార్త్, సౌత్ ట్రాఫిక్ సిఐలు, ఎస్‌బి సిఐలు, కమిటీ నిర్వాహకులు ఉన్నారు.



ప్రమాదపుటంచున 'సోమశిల'..!

◆అప్రాన్ నిర్మాణం అగమ్యఘోచరం
◆గేట్ల రోప్స్‌కు తుప్పు
◆జిల్లా రైతాంగంలో తీవ్ర ఆందోళన

సోమశిల ప్రాజెక్టు ప్రమాదపు అంచున ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి సరైన నిర్వహణ లేకపోవడం, ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడంతో దెబ్బతింది. సెప్టెంబర్, అక్టోబర్‌లలో నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు, వరదలు రానుండడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సోమశిల ప్రాజెక్టులో అప్రాన్ నిర్మాణం నిలిచిపోయింది. కనీసం నిధులు ఇవ్వకపోవడంతో ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే కేంద్ర నిపుణుల కమిటీ ప్రాజెక్టును సందర్శించి ఇప్పటికే పలు సూచనలు చేసింది. అది ఎప్పుడో బుట్టదాఖలు చేశారు. రూ.98 కోట్లు విలువైన పనులు కొంత చేసి పక్కన పెట్టేశారు. ప్రస్తుతం అప్రాన్ కోసం రూ.80 కోట్లు, గేట్లు నిర్వహణ కోసం రూ.2.5 కోట్లు, కండలేరు కరకట్టల కోసం రూ.16 కోట్లు అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లాకు సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకు వరం. జిల్లా రైతాంతం సాగునీటి, ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తుతం సోమశిల 78 టిఎంసిల సామర్థ్యంతో ఉంది. కండలేరులో 68 టిఎంసిలు. ప్రతేడాది సెప్టెంబర్, అక్టోబర్‌లలో భారీ వర్షాలు, వరదలు వస్తాయి. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు. 2022లో ఏకంగా ఐదు లక్షల క్యూసెక్కుల నీరు సోమశిల నుండి కిందకు విడుదల చేశారు. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుభాగంలో అప్రాన్ పూర్తిగా దెబ్బతింది. పెన్నా పరివాహక ప్రాంతాల్లో వరద నీరు వచ్చి భారీగా నష్టపోయారు. అటు తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్రాన్ నిర్మాణానికి రూ.98 కోట్లతో టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు సుమారు రూ.22 కోట్లు విలువైన పనులు చేశారు. ప్రాజెక్టు ముందు భాగాన సిమెంట్, కమ్మితో కొంత పనులు చేశారు. అటు తరువాత బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమైనది అప్రాన్, డ్యామ్ ముందు భాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీట్ తో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వార నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా అప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇదే ఇప్పుడు ప్రమాదంగా మారింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికే ప్రమాదం. జూలై 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులను సందర్శించారు. ప్రమాదాన్ని గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకోసం అవసరమైన నిధులు సిఎంతో మాట్లాడి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అప్రాన్ నిర్మాణానికి రూ.80 కోట్లు అవసరం ఉంటుందని చెప్పారు. కండలేరు ప్రాజెక్టులు బలహీనంగా ఉండడంతో వాటి నిర్మాణానికి రూ.16 కోట్లు, సోమశిల గేట్లు మరమ్మతులకు రూ.2.5 కోట్లు అవసరమని చెప్పారు. ఆగస్టు 18 సిఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టు సందర్శించి నిర్మాణం చేపడుతామని ప్రకటించారు..

సోమశిల గేట్లు, రోప్స్‌కు తుప్పు..!

సోమశిల ప్రాజెక్టుకు 12 గేట్లు ఉన్నాయి. వీటికి నిత్యం గ్రీస్ పూయడంతోపాటు, మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి కూడా గేట్ల మరమ్మతుల కోసం ఇవ్వలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అనేక చోట్ల గేట్లు తుప్పుపట్టిపోవడం, ఇనుప వైర్లు దెబ్బతిన్నాయి. నిత్యం గ్రీస్ వినియోగించి గేట్లు తీయాలి. అనేక రోజులుగా ఆ పని చేయలేదని తెలిసింది. దీంతో ప్రాజెక్టులోని అనేక గేట్లు రోప్స్‌కు తుప్పు పట్టింది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి తెలిపారు. వెంటనే మరమ్మతులు చేసి, అప్రాన్ నిర్మాణంతోపాటు, గేట్లు, రోప్స్ మరమ్మతులు చేయాల్సి ఉంది. లేదంటే పెను ప్రమాదమేనని అధికారులు చెబుతున్నారు. తుంగభద్రా ప్రాజెక్టు గేటు తెగిపోయిన తరువాత సోమశిల పరిస్థితి చూస్తే ఇక్కడ ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సోమశిల ప్రాజెక్టుకు ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



సోమశిల ప్రాజెక్టు వద్ద దెబ్బతిన్న అప్రాన్

విద్యార్థులకు రుచికరమైన భోజనం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పాఠశాల విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల తల్లుల కమిటీ చైర్పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1 లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటు న్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ , మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలుఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

కందుకూరు సబ్ కలెక్టర్‌గా నూతనంగా నియమితులైన తిరుమని శ్రీ పూజ నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజను మంగళవారం మార్యదపూర్వకంగా కలిశారు. నెల్లూరు వచ్చిన ఆమె పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో కమిషనర్‌ను కలిశారు.

వనమహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు విద్యుత్తు భవన్‌లో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యుత్తు భవన్ ఆవరణంలో సూపరిం టెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మొక్కలు నాటారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, రమేష్ చౌదరి, నరేంద్ర రెడ్డి బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహ రావు, అల్తాఫ్ మరియు ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు

విపిఆర్ రూ. కోటి విరాళం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు విజయవాడ వరద బాధితులకు భారీ సాయం ప్రకటిం చారు. మంగళ వారం విజయ వాడలో తన సతీమణి ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి సిఎం చంద్రబాబు నాయుడుని కలిసి చెక్కును అందజేశారు. విజయవాడ వరదల్లో సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తమ వంతు సాయం అందించామని వారు సిఎంకు తెలిపారు. ఆకలితో ఉన్న అబాగ్యులకు ఈ మొత్తం ఖర్చుచేయాలని వారు సిఎంను కోరారు. బాధిత ప్రజలు త్వరగా కోలు కోవాలని కోరారు. కష్టకాలంలో ప్రజలకు చేయూత నిచ్చిన వేమిరెడ్డి దంపతులను ముఖ్య మంత్రి ప్రత్యేకంగా అభి.నందించారు. కార్యక్రమంలో కేంద్ర విమానయాశాఖ మంత్రి కె.రామ్మోన్‌నాయుడు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



సిఎంకు కోటి రూపాయాలు చెక్కు అందిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

వరద బాధితులను ఆదుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో నగర ప్రజలు భాగస్వామ్యులు కావాలని కమిషనర్ సూర్యతేజ సూచించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం 55 వేల అల్పాహార ప్యాకెట్లను నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో మంగళవారం తెల్లవారజామున తరలించారు. విజయవాడ బయలుదేరిన 9 వాహనాలకు కమిషనర్ జెండా ఊపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిఎం, పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో భాగంగా భోజన ప్యాకెట్లను సిద్ధం చేసి తరలిసు న్నామని తెలిపారు. హోటల్స్ అసోషియేషన్లు, కేటరింగ్ బృందాల సహకారంతో లక్ష మందికి మధ్యాహ్నం భోజనం, మరో లక్ష మందికి రాత్రి భోజనాలను సిద్ధం చేసి తరలించనున్నామని కమిషనర్ వెల్లడించారు. అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ.సంజయ్,చంద్రయ్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు , రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వరద సహాయక చర్యలు

వరద ముంపుతో జల దిగ్బంధానికి గురైన విజయవాడ ప్రాంతం పూర్వ స్థితికి వచ్చేంతవరకు నెల్లూరు నగర పాలక సంస్థ నుంచి సహాయక చర్యలను కొన సాగిస్తామని కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. వరద బాధితుల సహాయార్థం నగరంలోని షాదీ మంజిల్, ఏ.సి నగర్, కొండాయ పాలెం, ఇస్కాన్ టెంపుల్ హనుమాన్ జంక్షన్ కేటరింగ్ కేంద్రాల్లో సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణాలను కమిషనర్ మంగళవారం తనిఖీ చేసారు.

ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :ఎసిఎస్ఆర్ ప్రభుత వైద్య కళా సాల ప్రిన్సిపాల్ గా భాధ్యత లూ స్వీకరించిన డాక్టర్ గోవిందను యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ అండ్ ఉద్యోగుల యూనియన్ అధర్వంలో ఘనంగా సన్మానించారు. యూనియన్ గౌరవ అద్యక్షులు నరమాల సతీష్ కుమార్ మాట్లాడుతు వైద్యశాల, వైద్య కళాసాల అభివద్ధిలో, సమస్యల పరిష్కారంలో తమ వంతు సహాయ,సహకారాలు అందజేస్తామన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గంగాధర్, జిల్లా కార్యదర్శి సందాని ,అద్యక్షులు కమ్మటి శ్రీనివాసులు, జబ్బార్, గోవిందారెడ్డి, భాస్కర్, విజయకుమారి, రుతమ్మ,అస్లాం,రాజీవ్ రెడ్డి,మహేష్,కళ్యాణి,రీట తదితరులు పాలుగొన్నారు.



ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : స్థానికంగా పండించే ఆహార పదార్థాలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని కోరుతూ కందుకూరు ప్రాజెక్టు సిడిపిఒ సూచించారు. రెండో సెక్టార్ సూపర్‌వైజర్ సిడిపిఒ ఆధ్వర్యంలో మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఏడవ రాష్ట్రీయ పోషణ మాస్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలన్నారు. సర్పంచ్ ఎన్ వరమ్మ స్కూల్ హెడ్మాస్టర్ రాజేంద్రప్రసాద్ కేరమ వెంకటేశ్వరమ్మ హైమావతి సరళ గర్భవతులు ఉన్నారు.

గుడ్లూరు : గర్భిణులు, బాలింతలలో రక్తహీనత నివారణకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టిసారించాలని ఐ సి డి ఎస్ అధికారిని సూచించారు. బసిరెడ్డి పాలెం సచివాలయంలో రక్తహీనత పై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. గర్భిణుల, బాలింతలు పోషకాహారం తీసు కోవాలన్నారు. అంగన్‌వాడీలు అరుణ, మేన జూన్ చిన్నమ్మాయి పాల్గొన్నారు.

వరద నీటిలో చిక్కుకొని మహిళ మృతి

ప్రజాశక్తి - లింగసముద్రం : విజయవాడలో వచ్చిన వరదల్లో చిక్కుకొని యువతి మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల మేరకు మండలంలోని మొగిలిచర్ల గ్రామా నికి చెందిన పతకమూరి వరలక్ష్మి (38) ఇటీవల విజయవాడలోని సింగ్ నగర్‌లో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. శనివారం కాలనీని వరద నీరు చుట్టుముట్టింది. సింగ్ నగర్ లోని నివాసాలన్నీ నీట మునిగాయి. వరలక్ష్మి తల్లిదండ్రులు ఉంటున్న ఇంట్లోకి నీరు చేరడంతో ఆమె నీటిలో చిక్కుకొని పోవడం వల్ల ఊపిరాడక మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం మొగిలిచర్ల గ్రామంలో తెలియడంతో విషాదఛాయలు అలముకున్నాయి. ఆమె మృత దేహాన్ని మొగిలిచర్లకి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కందుకూరు : ఈనెల 1 నుంచి 6వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆందోళనలు జరగనున్నాయి. అందులో భాగంగా మంగళ వారం సిపిఐ కార్యాలయంలో కార్యక్రమాలకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరిం చారు. కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడారు.

నెల్లూరు : 6న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన సిపిఐ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు.

జగన్‌ను కలిసిన ఎంఎల్‌సి

నెల్లూరు సిటీ : తాడేపల్లిలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం మర్యా దపూర్వకంగా కలిశారు. జిల్లాలోని పలు అంశాలపై ఆయనతో చంద్రశేఖర్‌రెడ్డి చర్చించారు.

నారు పెంపకంపై శిక్షణ

కందుకూరు :కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రసాద్ బాబు, శాస్త్రవేత్తల ఆద్వర్యంలో రైతులకు, రైతు మహిళలకు, గ్రామీణ యువతకు కేవీకే లో ప్లాస్టిక్ ట్రే లలో కూరగాయలు, పూల నారు పెంపకం పై 5 రోజుల నైపుణ్యాభివృద్ధి జరిగింది.ప్లాస్టిక్ ట్రేలు, కోకోపీట్ (మాగబెట్టిన కొబ్బరి పీచు), జీవ శిలీంద్రనాశినులైన ట్రైకోడెర్మ విరిడే, సూడోమోనాస్ తో షేడ్ నెట్ లో మిరప, బంతి, టమాటా, వంగ నారును పెంచే విధానం పై నైపుణ్యా భివృద్ధి శిక్షణ నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాయాంక్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ .జ్యోతి, డాక్టర్ నిహారిక, వివేక్ , డాకటర్ .శ్రీరంగ పాల్గొనారు.

జిజిహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జిజిహెచ్ డాక్టర్లు ప్రమాద వశాత్తు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఏడేళ్ల బాలుడికి దాదపుగా 20 మంది వైద్యులు , సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి చికిత్స చేశారు. మంగళవారం జిజిహెచ్‌లో ఏర్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటిండెంట్ , ఆర్థోపెడిక్ విభాగం వైద్యనిపుణులు డాక్టరు మస్తాన్‌బాషా చికిత్సలకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. మైపాడు సమీపంలోని రాముడుపాలెంలో రొయ్యల గుంటల వద్ద నాగార్జున, అనిత దంపతులు తమ పిల్లలతో కలిసి కాపలా ఉంటుండేవారు. సాయంత్రం సమయంలో నాగార్జున, అనిత దంపతులకు చెందిన కుమారుడు వరుణ్ ప్లాస్టిక్ చాపను తీసుకొని రొయ్యల గుంట మీద వస్తున్న సమయంలో ప్రమాద వశాత్తు పక్కనే ఉన్న ఏరియేటర్ ఫ్యాన్ మిషన్‌కు చెందిన ఇనుపరాడ్‌కు చుట్టుకొని పోవడాన్ని వరుణ సోదరి స్రుజన గమనించి వెంటనే ఏరియేటర్ ఫ్యాన్‌ను నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఏరియేటర్ ఫ్యాన్ మిషన్ రాడ్డుకు చుట్టుకుని తీవ్రంగా గాయపడిన వరుణ్ అనే ఏడేళ్ల పిల్ల వాడిని, పది రోజుల కింద ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వరుణ్ పరిస్థితిని చూసిన వైద్యులు వెంటనే స్పందించారు. డాక్టర్ మస్తాన్ బాషా ఆధ్వర్యంలో 20 మంది వైద్య బందం టీంగా ఏర్పడి.. చికిత్స చేశారు. రెండు చేతులు, రెండు కాళ్ళు విరిగిపోయిన ఆ పిల్లాడికి ఐదు గంటల పాటు శస్త్రచికిత్స చేశారు. పదిరోజుల తర్వాత మంగళవారం డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం వరుణ్ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో కూడా ఇంత మంచి వైద్యం అందించగలరని ఈ వైద్యులు నిరూపించారు తమ కుమారుడికి వైదం చేసి ప్రాణాలు కాపాడిన ప్రతి ఒక్కరికి ఆ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యశాల సూపరింటిండెట్ సిద్దానాయక్, ప్రిన్సిపాల్ డాక్టరు గోవింద్, అనస్థిషియా వైద్యులు శ్రీనివసరావు, అత్యవసర మెడిసెన్ విభాగం హెచ్‌ఒడి కిరణ్ , దివ్యా, రాజు, అనీల్ ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్ అమలుపై చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో 2024-2025 ఏడాదికి ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేసేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ అమలుకు శాఖలవారీగా పొందుపరచాల్సిన నివేదికపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌టిల పరిపుష్టి కోసం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా శాఖల్లో కేటాయింపులు చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎస్టీలకు ప్రయోజనాలు సమకూర్చడం, ఎస్‌టిల హెబిటేషన్లలో చేపట్టాల్సిన అభివద్ధి కార్యక్రమాలపై దష్టి సారిస్తూ ఎస్‌టిల ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు, తాగునీరు, విద్య, ఉపాధి కల్పన మొదల్కెన అంశాలపై దష్టిపెట్టాలన్నారు. ప్రధానంగా డ్వామా, డిఆర్‌డిఎ, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, ఆర్ అండ్ బి, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, ఐసిడిఎస్‌శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల్లో ఎస్టీలకు అధికంగా ప్రయోజనం కల్పించేలా సబ్ ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఐటిడిఎ పిఒ పరిమళ, జెడ్‌పి సిఇఒ కన్నమనాయుడు, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, రవీంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఆర్‌అండ్‌బి, విద్యుత శాఖల ఎస్‌ఈలు గంగాధర్, విజయన్, సిపివో రాజు, డిఇఒ రామారావు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి ఉన్నారు.

శాంతిభద్రతలకు పటిష్ట చర్యలు : సిఐ

కందుకూరు : శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసు కుంటామనికందుకూరు సిఐ. కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన పాత్రికేయుల పరిచయ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉంటే దొంగతనాల నుంచి తమను తాము రక్షించు కోవచ్చునన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్లకు వాహనాలు ఇచ్చి నడిపించే విధానాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు తారస పడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పట్టణంలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



కె వెంకటేశ్వరరావు , సిఐ

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ముత్యాలపాళెం ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి సమయం దాటిన తరువాత మేరిగ పాల్ అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి పారిపోయారు. స్థానికుల కథనం మేరకు మృతుడు బోగోలు మండలం, చెన్నారాయుని పాళెం ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు బావిస్తున్నారు. గడిచిన కొన్ని రోజులుగా ముత్యాల పాళెం ప్రాంతంలో ఒక అద్దె ఇంటిలో మృతుడు నివాసం ఉంటున్నాడని గుర్తించారు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ సాంబశిరావు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు.

పంటలు పరిశీలన

తోటపల్లిగూడూరు : వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లలేదని ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు రా జ్ కుమార్ వెల్లడించారు. మంగళవారం ఆయన డిడిఎ శివన్నారా యణ , మండల వ్యవసాయ అధికారి వివి శి రీష రాణిలతో కలసి తోటపల్లిగూడూరు మండ లంలో వ రి పంటను వర్షాల కారణంగా పంటలను పరిశీలించారు. వ్యవసాయ సహాయకులు సుమంత్, రైతులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి - లింగసముద్రం : ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో లింగసముద్రం పిహెచ్‌సి సెంటర్‌లో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. గత ప్రభుత్వం ఫిబ్రవరి 9వ తేదీన ఆశా వర్కర్లు పరిష్కరిస్తానని గజిట్ నోట్లో పొందు పరిచిందన్నారు. జిఒ ఇవ్వలేదన్నారు. ఈ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిపై స్పందన లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అనంతరం లింగసముద్రం పీహెచ్ సెంటర్లో ఉన్న సిహెచ్‌ఒ జి శ్రీనివాస్ రావు మరియు ఆశ సోషల్ ఆఫీసర్ క్షత్రియ కుమారికి వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఆశ లీడర్ కాటా రవణమ్మ, జేవీ ప్రమేల, సిహెచ్ మణికుమారి, కె శ్రీలక్ష్మి, సుల్తాన్ బి, విజయలక్ష్మి, గీత ఉన్నారు.



లింగసముద్రంలో..

తోటపల్లిగూడూరు : ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని ఎపి ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ డిమాండ్ చేశారు. మండలంలోని వరిగొండ, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మంగళవారం ఘనంగా ఆశా డే జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మధుసూదనమ్మ, రేణుకమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కోల్‌కతా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి, అనంతరం హత్య చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఆ శా వర్కర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడారు. ప ని ప్రదే శాలలో మహిళలకి భద్రత కల్పించాలన్నారు. మహిళా రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. వరి గొండ పిహెచ్సి ఆశా వర్కర్స్ కోసూరు విజయ మ్మ, డి. దేవ సేనమ్మ సాదేపల్లి సుశీల, శీనమ్మ, జయమ్మ, నాశిన హేమ, కోడూరు పిహెచ్సి చందన, కళ్యా ణి, శైలజ, శిల్ప ఉన్నారు.



తోటపల్లి గూడూరులో..

గుడ్లూరు :ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుడ్లూరు మండలంలోని ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. . వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారి వేతనాలు పెంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు .అనంతరం మండల మెడికల్ ఆఫీసర్, డాక్టర్ మారుతి రావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. యూనియన్ లీడర్ పి లక్ష్మి కుమారి, ఎన్ శేషమ్మ, ఝాన్సీ రాణి, రాధా ఉన్నారు.

ఇసుక సమస్యకు పరిష్కారం చూపండి

భవన నిర్మాణ కార్మిక సంఘం


ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామంటూ చేసిన హామీని అమలు చేసి ప్రజలకు ఇసుక ఇక్కట్లను తొలగించాలని భవన నిర్మాణ కార్మిక రంగాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న కార్మిక కుటుం బాలను ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని దామ వరపు చెన్నమ్మ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్ .శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవించేటువంటి 40 రకాల పనులు నిలిచిపోయన్నారు. లక్షలాదిమంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుకను నిర్మాణ రంగానికి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షలు ఆవుల పెంచలయ్య, మాట్లా డుతూ ఇసుక లేని కారణంగా లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులు అప్పులతో అర్ధ ఆకలితో జీవిస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇసుకను నిరం తరాయంగా సరఫరా చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం.చిరంజీవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.సంపూర్ణ, పి. బాలరాజు, ఎన్.కోనయ్య, ఎస్‌కె సమీవుల్లా, టి.మల్లి, ఎన్ వెంకట్రావు, శేషం వెంకయ్య, మల్లికార్జున,కె శ్రీనివాసులు కన్నయ్య సుధాకర్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్ శ్రీనివాసులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇందూరి. సాయి మృత దేహాన్ని టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు సందర్శించారు. కుటుం బ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ఆర్థిక సాయంగా 15000 అందజేసి ధైర్యంగా ఉండాలని చెప్పారు. టిడిపి అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు మానవతా దకృథంతో ఈ సహాయం చేయడంపై పలువురు అభినందిస్తున్నారు.



ఓదార్చుతున్న పిడికిటి వెంకటేశ్వర్లు

బటిఎ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు :పాఠశాల అభివృద్ధి కోసం గౌరవప్రదంగా ఎన్నుకున్న ఎస్ఎంసి సభ్యులను మరుగుదొడ్ల ఫోటోలు తీయమనడం సమంజసం కాదని బిటిఎ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలంలోని పాత వెల్లంటి, అమంచర్ల , పొట్టేపాలెం, దేవరపాలెం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో బిటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిటిఎ రాష్ట్ర వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడారు. ఖాజా రహంతుల్లా,ఎ.హరి, రవి,ఎన్. హరి,శంకరయ్య ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం సభ్యులు ఆర్ నగేష్ అన్నారు. మంగళవారం మట్టి వినాయకులను ఉపయోగిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే అంశం పైన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నగర కమిటీల ఆధ్వర్యంలో పప్పుల వీధిలోనే వైవిఎం హైస్కూల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ముఖ్య వక్తగా హాజరైన నగేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. డివైఎఫ్ఐ నగర్ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రాబోయే తరం విద్యార్థులదే కాబట్టి విద్యార్థులు, యువత పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి జగదీష్ శేఖర్ శ్రీనివాసులు ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి చరణ్ విష్ణు యశ్వంత్ ఉన్నారు.



మాట్లాడుతున్న నగేష్

వైసిపి బలోపేతానికి కృషి



ప్రజాశక్తి-మర్రిపాడు: ప్రజాక్షేత్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అభిమానం ఉందని, సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు డీలా పడినా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం బ్రాహ్మణపల్లి లోని మేకపాటి నివాసంలో మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు టౌన్, రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులుగా గెలుపొందిన ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏమైనా అన్యాయాలు జరిగినా, అక్రమాలకు పాల్పడినా ప్రజల వైపు నిలబడి పోరాటం చేసేలా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో పలువురు చిరుద్యోగులను తొలగిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా జరగడం వల్ల బ్రిడ్జిలు దెబ్బతింటున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొస్తున్నారని, వీటన్నింటిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా అందరం సమిష్టి కార్యాచరణ సిద్ధం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

విట్స్ కళాశాలలో 122 మంది రక్తదానం



ప్రజాశక్తి-కావలి: స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ మధుకర్ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ లో రక్త నిల్వల కొరకు ప్రయత్నంలో భాగంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.రామకృష్ణ పర్యవేక్షణలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు రక్తదానం చేశారు. ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ పోట్లు సాయి విఠల్, బ్లడ్ బ్యాంకు డాక్టర్ ఎస్. విజయవాణి ఈకార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ, అన్ని దానాలలో కెల్లా రక్తదానం గొప్పదన్నారు. అత్యవసర సమయాలలో ఇది మనిషికి జీవం పోస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 122 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్లు ఎస్. రామ కృష్ణ, ఎ. నాగలక్ష్మి, ఏ. శివకుమార్ లు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించడాన్ని కళాశాల చైర్మన్, అకాడమిక్ డైరెక్టర్ దొడ్డ ప్రత్యుషరెడ్డి, అకాడమిక్ ఇన్ఛార్జి డి. లిఖిత్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వరద బాధితుల సహాయార్థం



ప్రజాశక్తి-దగదర్తి: భారీ వర్షాలు, తీవ్రమైన వరద ముంపుతో విలవిల్లాడుతున్న విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయం అందించేందుకు దగదర్తి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది మంగళవారం విజయవాడకు బయలుదేరారు. భారీ వర్షాలు కురిసి ఆగిన మూడు రోజుల తరువాత కూడా విజయవాడలో ఇంకా వేలాది మంది వరదముంపులోనే దుర్భర జీవితం గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతోపాటు అనేకమంది వరద బాధితులకు సహాయం అందించేందుకు విజయవాడలోనే మకాం వేశారు. ఈ నేపథ్యంలో దగదర్తి ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవి, ఈఓపీఆర్డీ జె గోపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దగదర్తి, అనంతవరం పంచాయతీ కార్యదర్శులు ఎం సునీల్ కుమార్, ఎస్వి వేణుగోపాల్ పర్యవేక్షణలో 14 మంది ప్రత్యేక వాహనంలో టీమ్గా విజయవాడకు పయనమయ్యారు. వరద బాధితులకు సహాయ, సహకారాలు అందించేందుకు బయలుదేరిన టీమ్తో పాటు వరద ముంపు ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలకుండా 15 కట్టల బ్లీచింగ్, సున్నం, 60 లీటర్ల హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని పారిశుధ్యం నివారణ కోసం సిబ్బంది ప్రత్యేక వాహనంలో తమ వెంట విజయవాడకు తీసుకెళ్లారు.

త్వరలో 'ఉపాధి' జాబ్ కార్డులు అందజేత

ప్రజాశక్తి-సంగం: గ్రామంలో పేద ప్రజలకు ఉపాధి హామీ జాబ్ కార్డులను జనసేన నాయకులు త్వరలో అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా నాయకులు ఆనందరావు, భానుకిరణ్, మధన్ యాదవ్లు మాట్లాడుతూ వంద రోజులు పని దినాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం ఈ పథకం ద్వారా పేదవాళ్లు ఒక సంవత్సరంలో వంద రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఒక్కొక్క రోజు 300 రూపాయలు కూలి ఇచ్చేలా రూపు దిద్దిన విషయం అందరికి తెలిసిందే. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖ, గ్రామాల అభివృద్ధి కోసం మంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందన్నారు. రెండు రోజుల్లో అందరికీ జాబ్ కార్డులు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దని మీకోసం జనసేన పార్టీ ఉందని తెలిపారు.

సబ్సిడీతో మినుము విత్తనాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో మినుము సాగుకు సన్నద్ధంగా ఉన్న రైతులకు 30 శాతం సబ్సిడీతో విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ తెలిపారు. పల్లాకు తెగులును తట్టుకొని అధిక దిగుబడినిచ్చే విబిఎన్8 రకం, మినుము పంట కోత దశలో ఉన్నప్పుడు ఒకటి రెండు వర్షాలకు కాయ తడిచినప్పటికీ కూడా గింజలు నేల రాలకుండా, మొలకెత్తకుండా ఉండే లక్షణాలను కలిగి ఉన్న ఈ రకాన్ని రైతుల కోరిక మేరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కేజీ మినుము విత్తనాల పూర్తి ధర 140 రూపాయలు, 30 శాతం ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు కేవలం 98 రూపాయలకే అందించనున్నట్లు తెలిపారు. ఈ మినుము విత్తనాలు నాలుగు కేజీల సంచి ధర 392 రూపాయలు కాగా ఎకరానికి రెండు సంచుల చొప్పున ఒక రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు పొందవచ్చునని తెలిపారు. విత్తనములు కావాల్సిన రైతులు సేవ కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు.

గిరిజనులకు జనన ధ్రువీకరణ పత్రాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఎస్టి కుటుంబాలలో ఆధార్ కార్డులు లేని వారి కుటుంబాలను పరిశీలించి ఆధార్ కార్డులు ఏర్పాటు చేయుటకు ఎంపీడీఓ, ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు మండలంలోని అప్పారావు పాలెం ఎస్టి కాలనీలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అధికారుల నుంచి పంపబడిన జాబితా ఆధారంగా వారిని గుర్తించి బర్త్ సర్టిఫికెట్లు లేని వారికి వాటిని ఏర్పాటు చేయించి ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ సూచించారు. అదేవిధంగా కాలనీలోని వారికి ఆధార్ కార్డుల ప్రాధాన్యతను తెలిపి ముఖ్యంగా అంగన్వాడీ, స్కూలుకు వెళుతున్న పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకొనుటకు వారికి అవగాహన కల్పించారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ, ఐజాక్ ప్రవీణ్

విద్యా కార్యక్రమాల అమలు పై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు,వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు పాఠశాలలోని టాయిలెట్ల నిర్వహణ, పరిశుభ్రత వారి విధులు,బాధ్యతలు తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. .ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 జ్యోతి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎస్.ఎం.సీ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు,సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేసి విద్యా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి 2 ధనలక్ష్మి మాట్లాడుతూ సోమ,గురువారాల్లో వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు,బుధ,శుక్రవారాలలో ఎస్ఎంసి సభ్యులు టాయిలెట్ల ఫొటోలు తీసి అప్లోడ్ చేసే బాధ్యతను తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్ రాజేంద్ర కుమార్ పాఠశాల యాజమాన్య కమిటీ బాధ్యతలు,వారు నిర్వర్తించాల్సిన విధులు, టాయిలెట్లు,మధ్యాహ్న భోజన పథక నిర్వహణ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈ.ఓ.ఆర్.డి మస్తాన్ ఖాన్, మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు, వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎస్ఎంసి చైర్మన్లు, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏటి కాలువకు మరమ్మతులు చేపట్టండి

గప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

6000 ఎకరాల ఆయకట్టు కలిగిన ఆత్మకూరు చెరువుకు వచ్చే ఏటి కాలువ జమ్ముతో నిండి ఉందని నేటి కాలం మరమ్మతులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఆత్మకూరు మండల శాఖ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఆత్మకూరు మండల అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, జయరామయ్య, ప్రసాద్, రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు రైతులతో కలిసి చెరువు సప్లై కెనాల్ ను గొల్లపల్లి వద్ద పరిశీలించారు. జమ్ముతో పూర్తిగా నిండి ఉందని ఏటికి నీళ్లు వచ్చిన చెరువుకు వచ్చే పరిస్థితి లేదని తెలియజేశారు.

గొల్లపల్లి నుంచి బొగ్గేరు వాగు నుండి ప్రత్యేకంగా 10 మీటర్ల వెడల్పుతో 7.2 కిలోమీటర్ల దూరం గల సప్లయ్ కెనాల్ను ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. సహజ సిద్ధమైన బొగేరు వాగు నుండి ఈ ఏర్పాటు చెరువును నిర్మించిన రాయల కాలం నాడే ఏర్పాటు చేశారన్నారు. ఆత్మకూరు చెరువు పూర్తిగా ప్రస్తుతం ఎండిపోయి ఉందన్నారు. నిర్వహణ పూర్తిగా వదిలివేసిన పరిస్థితులు మనం చూస్తున్నామన్నారు. ఆత్మకూరు చెరువు పారుదల కాలువలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, 22 లక్షల రూపాయలు వెచ్చించి పూడికతీత పనులను చేయిస్తున్నారన్నారు. గతంలో ఆత్మకూరు చెరువు తూముల మరమ్మతులను చేసి ఉన్నారని తెలిపారు. ఆత్మకూరు చెరువుకు నీరందించే ఈ ఏటి కాలువ మరమ్మతులు చేయలేదని ,సుమారు పది అడుగుల ఎత్తున జమ్ము పెరిగి ఉందన్నారు. బొగ్గేరు సాగినప్పటికీ ఈ ఏటి కాలువ నుండి ఆత్మకూరు చెరువుకు నీరు రావడం కష్టమే అన్నారు. గొల్లపల్లి రైతులు అందించిన సమాచారం మేరకు కొద్దిపాటి నీరు వస్తే ముందుకు సాగక వెనుకకు బొగ్గేరులోకే చేరుతుందని తెలిపారు. మూడేళ్ల క్రితం ఈ ఏటి కాలువకు మరమ్మతులు చేశారని, వర్షాలు కురవకపోతే ఆత్మకూరు చెరువుకు సోమశిల జలాలు అవసరమవుతాయన్నారు. కొద్దిగా వచ్చే సోమశిల జలాలు ఈ ఏటి కాలువ ద్వారా ఆత్మకూరు చెరువుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. పారుదల కాలువలకు నిధులను తీసుకొచ్చి పూడికతీత పనులు చేయించిన మంత్రి ఆనం ఏటి కాలువలో ఉన్న జమ్ము గడ్డి తొలగించకపోతే పారుదల కాలువలకు సాగునీరు అందదన్నారు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంప్రదించగా అంచనాలు తయారు చేసి మంజూరుకు పంపి ఉన్నామని తెలిపారు.

మంత్రి ఆనం ఆత్మకూరు చెరువు ఆయకట్టు కింద ఉన్న 6 వేల ఎకరాల రైతుల వ్యవసాయానికి ఏటి కాలువ మరమ్మతులు చేయించాలని కోరారు. ఆత్మకూరు చెరువు సప్లయ్ కెనాల్ మరమ్మతులకు వెంటనే నిధులను కేటాయించగలరని కోరారు.


..సప్లయ్ కెనాల్ను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆశా వర్కర్స్ ల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ డే సందర్భగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ధనమ్మ మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ సంక్షేమం శాఖ అధికారులతో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రతినిధులతో జరిగిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఓలను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇస్తామన్న రికార్డులు వెంటనే ఇవ్వాలన్నారు.పని చేయని సెల్ ఫోన్ లతో వివరాలను ఆన్ లైన్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలన్నారు, కలకత్తా లో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం,హత్య చేసిన వారిని కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళకు రక్షణ చట్టం చేయాలని,మహిళలు పనిచేస్తున్న వర్క్ ప్లేస్ లో మహిళ వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బలక్షమ్మ, సబిరా, అక్కమ్మ, మహేశ్వరి, లక్ష్మమ్మ, సునీత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

పాత పెన్షను అమలు చేయాలని నిరసన

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు ప్రస్తుతం అమలవుతున్న కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేది ప్రభుత్వ ఉద్యోగస్తుల జీవితాల్లో చీకటి రోజన్నారు. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి ఓపిఎస్ పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఆగవన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగులకు వేసే భిక్ష కాదని.. అది ఉద్యోగుల హక్కు అన్నారు. 117 ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఐఆర్ ను వెంటనే ప్రకటించడంతో పాటు పిఆర్సీ కమిటీని నియమించాలన్నారు. అనంతరం ఉదయగిరి తహశీల్దారుకు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు మండలాల ఏపీటీఎఫ్ నాయకులు షబ్బీర్, ఓబులేసు, ఎండి గౌస్, ఖాజా, జీలాని, మాధవ రాజు, ఖాజాపీర్ ,మార్కండేయులు, ఖాజా అహ్మద్, నరసింహులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు




మాట్లాడుతున్న డాక్టర్ ఎం.శివ కల్పన

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రస్తుతం సీజన్లో ప్రభలే డయేరియా,టైఫాయిడ్ కామెర్లు అతిసార, దోమ కాటుతో వ్యాపించే మలేరియా,డెంగీ, చికున్ గున్యా వ్యాధులపై ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్పన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆశ డే లో భాగంగా ఆశా కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ లార్వా జ్వరం కేసుల సర్వే నిర్వహించి జ్వరం కేసులను గుర్తించిన వెంటనే వారి వివరాలను సేకరించాలి. ప్రతి ఎం.ఎల్.హెచ్.పి డెంగీ నిర్ధారణ పరీక్షలు విలేజ్ హెల్త్ క్లినిక్ లో తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన ఆన్లైన్ యాపులు ప్రతిరోజూ అప్డేట్ చేయాలని ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే పోషకాహార వారోత్సవాలలో భాగంగా ప్రతి గర్భిణీ, బాలింత, కౌమార బాలికలకు పోషకాహార ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో సి.హెచ్.ఓ సి.హెచ్ శివకుమారి,ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య, సబ్ యూనిట్అధికారి ఎస్.జి.నౌషద్ బాబు, టీబీ ఆర్గనైజింగ్ సూపర్వైజర్ బి. వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు వై .చెన్నయ్య,టి.అంకమ్మ పాల్గొన్నారు.

గండువారి పల్లిలో క్షుద్ర పూజలు కలకలం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: అనుమసముద్రంపేట మండలం, గండు వారి పల్లి లో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కోసిన నిమ్మకాయలు, కుంకుమ, పసుపు చల్లి ఉండడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒక్కసారి ఉలిక్కి పడ్డారు. విషయం గ్రామస్తులకు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ పేట ఎస్ఐ సైదులు వచ్చి పరిశీలించి సంబంధిత అనుమానం ఉన్న ఒక ఇంటిలో పరిశీలించగా ఒక గుంట తవ్వి ముగ్గులు వేసి ఉండడానికి గుర్తించారు. అనుమానం ఉన్న కొందరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతుండడంతో ఈ పాఠశాలను మోడల్ పాఠశాలకు తరలించి అక్కడ విద్యాభ్యాసం నిర్వహించారు. ఈ సమస్య పరిష్కరించే వరకు తమ విద్యార్థులను పాఠశాలకు పంపించమని ఆందోళన వ్యక్తం చేశారు.



సాగునీరు విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు

ఇందుకురిపేట మండలంలో పలు గ్రామాల్లోని చెరువులకు జాఫర్ సాహెబ్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమైక్యవారు మంగళవారం జెసికి వినతిపత్రం సమర్పించారు. మండలంలో వర్షం భారం విద్య పలు గ్రామాలలోని చెరువుల్లో నీరు అడుగంటాయని తెలిపారు. ముఖ్యంగా గంగపట్నం, రాముడు పాలెం, నిడిముసలి, కుడితిపాలెం, పల్లిపాడు, ఇందుకూరుపేట, మైపాడు వరకు ఉన్న గ్రామాలకు నీటిని అందించాలని తెలిపారు.

ఈ పై గ్రామాల ప్రజలకు పశువులకు అత్యవసరంగా నీటి అవసరం ఉందని తెలిపారు. సోమశిలలో నీటి నిలువనున్నవని తెలిపారు. నెల్లూరు బ్యారేజీ వద్ద కూడా నిల్వలో ఉన్నవని తెలిపారు. ప్రజలకు, పశువులకు తాగు ఇతర దైనందిన అవసరాలకు నీటిని అందించాలని కోరారు.

నాసిరకంగా తారు రోడ్డు పనులు..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారి నుంచి నందవరం ఉదయగిరి వెళ్లరోడ్డు పనులు నాసిరకంగా జరుగుతున్నాయని వాహనదారులన్నారు. రోడ్డు మరమ్మతులు జరుగుతున్న రోడ్డు జాయింట్లు కూడా సరిగా వేయడం లేదని వాపోయారు. ఎక్కడికక్కడ తారు కంకర లేచిపోయి దర్శనమిస్తున్నాయి. రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. ఈ రోడ్డు పనుల్లో వాడే కంకరలో నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు వాహన చోదకులు అంటున్నారు. కొన్నిచోట్ల బాగున్న తారుపైనే మరో లేయర్ వేస్తున్నారు. ప్యాచ్ లు వేసిన రెండు రోజులకే రోడ్డుపై కంకర చిందర వందరగా పడి ఉన్నాయి. ప్రభుత్వానికి చెడు పేరు తీసుకువచ్చేలా కాంట్రాక్టులు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని గ్రామస్తులు వాహనదారులు కోరారు.



మూడు ట్రాక్టర్లు సీజ్

ప్రజశక్తి-వరికుంటపాడు

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎఎస్ఐ శ్రీనాథ్ సీజ్ చేసి స్టేషన్కు తరలించారు.మంగళవారం గణేశ్వరాపురం పిల్లాపేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా ప్రకాశం జిల్లా పామూరు కి తరలిస్తుండగా ఎఎస్ఐ తన సిబ్బందితో కలిసి పట్టుకొని మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు.ఇసుక అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు .ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పాటించాలని కోరారు.

వినాయక చవితి వేడుకల్లో రికార్డింగ్ డాన్సులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

రానున్న వినాయక చవితిపండుగ వేడుకల్లో అస్లీల నత్యాలను, రికార్డిగ్ డాన్సు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ పండుగకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలన్నారు.. వీధుల కేంద్రాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన భారీ వినాయక విగ్రహాలను పోటీపడి ఏర్పాటు చేయడం, వాటికి 5 నుండి తొమ్మిది రోజులదాకా వివిధ కమిటీల ఆధ్వర్యంలోపెద్దఎత్తున ఆర్భాటంగా శబ్ద కాలుష్యాన్ని కలుగజేసేలా ఔట్లు పేలుస్తూ , బ్యాండ్ మేళాలు మోగిస్తూ ., సాయంత్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం తగదన్నారు.

ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటాలు , శాస్త్రీయ జానపద భక్తిపూర్వకంగా ఉండి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉండక , కొన్నిచోట్ల సినీ రికార్డింగ్ డాన్సులు అర్ధనగ్న ప్రదర్శనలు చేయిస్తూ, సంప్రదాయాలను కూడా కలుషితం చేస్తుంటారు ! కాబట్టి ఈ సారి గణపతి ఉత్సవాల్లో ఎటువంటి అశ్లీలతకు తావివ్వకుండా ఉత్సవ కమిటీలు జాగ్రత్త వహించాలన్నారు.పోలీసు అధికారులు ముందస్తుగా దీనిపైహెచ్చరికలు జారీచేయాలన్నారు

ఇటీవల పసిపాపల నుండి వద్ద స్త్రీల దాకా జరుగుతున్న అఘాయిత్యాలను ఈ అశ్లీల రికార్డింగ్,డాన్సులు ,మద్యపానం పెంచకుండా ఉన్నతాధికా రులు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేయాలని ఆమె కోరారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం లోని అల్లిమడుగు పంచాయతీ లో గల అల్లిమడుగు సంఘానికి చెందిన బొచ్చు శంకర్ (34) సోమవారం రాత్రి 10 గంటల సమయం లో తన ఇంటి ముందు నేల పై చాప వేసుకొని నిద్రిస్తుండగా పాము కాటేసింది. వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించగా అప్పటికే చనిపోయాడని డాక్టర్ తెలిపారు. భార్య బొచ్చు సీనమ్మ బిట్రగుంట పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చింది.మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడకు తరలిన సిబ్బంది

బిట్రగుంట: రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా ఉన్నత అధికారుల ఆదే శం మేరకు విజయ వాడలో ముంపునకు గురైన ప్రాంతాల్లో శానిటేషన్ విధు లకు కోసం బోగోలు పంచాయతీకి సంబ ంధిఁచిన సిబ్బంది విజయ వాడకు వెళ్లారు.

తాతా వెంకటేశ్వర్లుకు విప్లవ కళా జోహార్లు

ప్రజాశక్తి-కోవూరు: దగదర్తి మండలం, తురిమెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి కళాకారులకు దళనాయకుడుగా తాతా వెంకటేశ్వర్లు జిల్లా లో జరిగిన ప్రజా ఉద్యమాలలో అక్షరాస్యత కార్యక్రమంలో కళాకారుడు గా పాల్గొన్నారు.ఆరోగ్యదీపం, సారా వ్యతిరేక ఉద్యమం లోను కళాకారుడిగా పని చేశారు. గాయకుడు, నటుడు, దర్శకుడు గా ప్రజలకోసం నిరంతరం కళా ప్రదర్శనలు ఇచ్చారు. అప్పటి నుండి నేటి వరకు ప్రజాతంత్ర ఉద్యమం లోను పనిచేస్తూ మంగళవారం ఆయన అనారోగ్యంతో మృతిచెందారు.వారి మృతి ప్రజానాట్యమండలికి తీరని లోటన్నారు.వారికి సంతాపం తెలియ జేస్తున్నామని తెలిపారు. .వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేస్తున్నామని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య తెలిపారు.


వీల్ చైర్ అందజేస్తున్న దృశ్యం

వీల్ చైర్ బహూకరణ

ప్రజాశక్తి-దగదర్తి : 0బీట్ -1 ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య తన తల్లి జ్ఞాపకార్థకంగా సామాజిక ఆరోగ్య కేంద్రంకు వీల్ చైర్ పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డిడిఓ అనిషా వీల్ చైర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు అనిషా మాట్లాడుతూ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య తన తల్లి పేరుపై వీల్ చైర్ అందించడం సంతోషదాయకమన్నారు.మరి కొందరు దాతలు ముందుకు వచ్చి పేదలకు భోజనం పండ్లు ప్రభుత్వం ఆరోగ్యం కు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ, హెడ్ నర్స్ నిర్మల, మాజీ మండల కో ఆప్షన్ షంషేర్, వైసిపి నాయకులు ఏడుకొండలు, ఎర్రగుంట్ల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

5వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

ప్రజాశక్తి-ఉదయగిరి: పంచాయతీలకు రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైనట్లు ఎంపీడీఓ డి ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయతీలకు రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు ఖాతాలకు జమైనట్లు తెలిపారు. అప్పసముద్రం 2.6, ఆర్లపడియ 2.7, బండగానిపల్లి 3.4, దాసరిపల్లి 3, జి అయ్యవారిపల్లి 1.65, గండిపాలెం 2.1, జి చెర్లోపల్లి 1 .3, జి చెరువుపల్లి 1.8, గన్నేపల్లి 1.7, కొండాయపాలెం 4.3, కష్ణంపల్లి 1.6, నేలటూరు 1.2, పుల్లాయపల్లి 2.2, శకునాలపల్లి 2.3, తిరుమలాపురం 3.8 ఉదయగిరి 13.4 వెంగల్ రావు నగర్ 2.5 లక్షల రూపాయలు నగదు జమ అయినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న ఎంఇఒ తోట శ్రీనివాసులు

అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి: డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ, దూర విద్యా విధానం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం ను మండల అభివృద్ధి అధికారిణి ఈశ్వరమ్మ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లకు దూర విద్యా విధానంపై సమావేశం నిర్వహించించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమ, గురువారాలు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణను డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించాలని తెలిపారు..కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, సిఆర్ ఎంటిలు పాల్గొన్నారు.